www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం 9, జూన్ 2024 పేజీలు : 4

## జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

- ఒక్క రోజే భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 5,454 కేసులు పరిష్కారం
- సత్వర న్యాయానికి లోక్ అదాలత్ ఏర్పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి : పాటిల్ వసంత్




వివరాలు 2లో



## వైద్య్య సహాయం..

# మరింత మెరుగు

- ఆరోగ్యశ్రీలో అదనంగా 65 కొత్త చికిత్స విధానాలు అమలు
- 1375 పాత చికిత్స విధానాలకు నగదు ప్యాకేజీ పెంపు
- వీటికి గాను 487 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు

**రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద** యాంజియోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నుముక వంటి ఖరీదైన వ్యాధులకు చికిత్స, ప్రస్తుతం అమల్లో ఉన్న ఆరోగ్యశ్రీ పథకంలోని చికిత్సల ప్యాకేజీ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీటికి సంబంధించి రూ.497.29 కోట్లు అవసరం కాగా శనివారం ఈ నిధులను విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద కొత్త చికిత్సా విధానాల కొరకు మరియు ప్రస్తుతము ఉన్న పథకాల ఆర్థిక సవరణ కొరకు మంత్రి భట్టి విక్రమార్క మల్లుతో జూన్ 7న రాష్ట్ర సచివాలయం లో సమావేశము జరిగింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము 2007 లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యము అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద 2.84 కోట్ల లబ్ధిదారులు ఉన్నారు. వీరికి 10 లక్షల వరకు ఆర్థిక సహాయం ఈ పథకం ద్వారా అందుతుంది. రాష్ట్రంలో ఈ సదుపాయము 1402 ఆసుపత్రుల ద్వారా అందించబడుతుంది. ప్రస్తుతము ఈ పథకం లో 1672 చికిత్సా విధానాలు అందుబాటులో వున్నాయి. ఇందులో 1375 విధానాలకు ప్యాకేజీ ధరలు పెంచాలని వైద్య నిపుణుల సూచనల మేరకు డిప్యూటీ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీలో అమలులో లేని యాంజియోగ్రామ్, పార్కిన్ సన్, వెన్నుపూస కు సంబంధించిన 65 అధునాతన చికిత్స విధానాలను ఇకనుంచి ఆరోగ్యశ్రీలో అమలు చేయాలని నిర్ణయించారు. వీటికి తోడు ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ లో ఉన్న 98 చికిత్సా విధానాలు రాజు ఆరోగ్యశ్రీలో చేర్చడం వల్ల దాదాపు 189.83 కోట్ల ఖర్చు ప్రభుత్వం పై పడనుంది. అంతే కాక, 65 కొత్త చికిత్సా విధానాలు అంగీకరించడం వల్ల ప్రభుత్వ%శీ% 158.20 కోట్ల ఖర్చు చేయనుంది. పై సవరణల వల్ల, మరియు కొత్త చికిత్సా విధానాలు చేర్చడం కోసం, ప్రభుత్వం అదనంగా 497.29 కోట్లు ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంజూరు చేశారు .

ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్)



## మొదట విడతలో ఇళ్లు.. రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..

కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) కూసుమంచి : అర్హులైన పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు....రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, భగత్ వీడు తండా, మంగళి తండా, మిగతా2 లో..

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- ప్రజల, అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి
- సహరించిన అందరికి కృతజ్ఞతలు
- ఎంపీపీ జనగామ శరత్‌రావు
- ముగిసిన చివరి మండల సర్వ సభ్య సమావేశం



2లో..



## నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

- అందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు సమిష్టిగా పనిచేయాలి
- అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు సమిష్టిగా పనిచేయాలని అడిషనల్ డీసీపీ లా%ం%ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శనివారం వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులందరితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేస్తే ఆర్థికంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయ్యే ప్రమాదం వుంటుంది కాబట్టి నకిలీ విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, కృత్రిమ కొరత సృష్టించి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా విత్తనాల మిగతా2 లో..

# మొదట విడతలో ఇళ్లు.. రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..





(మొదటి పేజీ తరువాయి)

ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట, గోరిలపాడు తండా, హిరామాన్ తండా, పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, మల్లేపల్లి, గట్టు సింగారం, గంగబండ తండా, లింగారం తండా, కోక్యా తండా, లోక్యా తండా, నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తానన్ని హామీ ఇచ్చారు. గడిచిన పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రేషన్ కార్డు,ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు తన సొంత ఇళ్లు కాబట్టి అక్కడి ప్రజలు ఇచ్చిన పదవితో వారందరి కోరికలు తీరుస్తానన్నారు.

రాబోయే మూడు సంవత్సరాల్లోపే పాలేరులోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని తెలిపారు

ఉచిత కరెంటు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తామని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంత్రి తో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పీటీసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కొరత లేదనే విషయాన్ని రైతులకు భరోసా కల్పిస్తూ..రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో ఏడు చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు.

డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించి, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ లో టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుండాలని పెర్కొన్నారు. అలాగే తనిఖీల సమయంలో వీడియోగ్రాఫీ చేయడం ద్వారా ఎవిడెన్స్ / అధారంగా వుంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఏడిఏలు శ్రీనివాస్ ,నరసింహారావు,విజయచందర్,కరుణశ్రీ,శ్రీనివాస్ రెడ్డి, ఏవో కిషోర్, సిఐ స్వామి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.08/ అక్షరం న్యూస్:** ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే రాజ మార్గమని, సత్వర న్యాయం కొరకై లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ స్పష్టం చేశారు. కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించింది. జాతీయ లోక్ అదాలత్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా సివిల్ , క్రిమినల్ ,బ్యాంకు పిఎల్సి కేసులు సుమారు 5,454 కేసులు ఒక్క రోజే పరిష్కారం అయ్యాయి. జాతీయ లోక్ అదాలత్ కు వచ్చే కక్షిదారుల సౌకర్యార్థం ఎస్బిఐ బ్యాంకు, భద్రాద్రి కొత్తగూడెం వారి సౌజన్యంతో పులిహోర మరియు మంచినీటి సౌకర్యం ను కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, మెజిస్ట్రేటట్లు బి.రామారావు, సాయి శ్రీ, శివ నాయక్, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ న్యాయవాదులు, బ్యాంక్ మేనేజర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రొఫెసర్లపై లైంగిక వేధింపులు

**- మహిళా ప్రొఫెసర్‌ను వేధింపులకు గురి చేసే వారిపై చర్యలు తీసుకోవాలంటూ సీబీఐటీ కళాశాలలో ధర్నా**

**- సిబిఐటీ కళాశాల నిత్యం వార్తలలో నిలుస్తుంది**

**- న్యూస్ సేకరణ కోసం వెళ్లిన విలేకరులతో దురుసుగా ప్రవర్తించిన సిబిఐటి కళాశాల సిబ్బంది.**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 08/ అక్షరం న్యూస్ :** మహిళా ప్రొఫెసర్ ను లైగింక వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గండిపేట్ లోని సీబీఐటీ కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఆందోళన బాట పట్టారు. మూడు నెలల నుంచి మహిళా ప్రొఫెసర్‌ను కోరిక తీర్చాలంటూ వేధిస్తుండటంతో మహిళకు మద్దతుగా శనివారం ఆందోళన నిర్వహించారు. అధికారికంగా ఈ విషయంపై స్పందించడానికి ఎవరూ అంగీకరించడం లేదు. వివరాల ప్రకారం గండిపేట్ సీబీఐటీలో పనిచేసే ఓ మహిళా ప్రొఫెసర్‌ను ఐక్యూఏసీ డైరెక్టర్లు సుశాంత్‌బాబు, త్రివిక్రమ్‌రావులు వేధిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు హెచ్చరించినా వారు లెక్క చేయకుండా వేధించినట్లు సమాచారం. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ నరసింహులుకు ఫిర్యాదు చేసినా ఇలాంటి ఘటన లు సర్వసాధారణమంటూ తేలికగా కొట్టి పారేశారంటూ ఆరోపించారు. దీంతో మహిళా ప్రొఫెసర్ కు న్యాయం చేయాలంటూ ఆమెకు మద్దతుగా బోధన, బోధనేతర సిబ్బంది ధర్నా చేశారు. న్యాయం చేయాలంటూ ప్రిన్సిపాల్ ఛాంబర్ లో అడ్డంగా పడుకొని నిరసన తెలుపుతున్న క్రమంలో బోధనేతర యూనియన్ అధ్యక్షుడు సంజీవ్ పైకి ఎక్కి ప్రిన్సిపల్ బయటకు వెళ్లిపోయాడు. ప్రిన్సిపల్ చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని సిబ్బంది హెచ్చరించినట్లు తెలుస్తుంది. కాగా కవరేజ్ కోసం వెళ్లిన మీడియాను అడ్డుకొని సిబ్బంది దురుసుగా ప్రవర్తించారు. గేటుకు తాళం వేసి మీడియాను బయటకు నెట్టేయడం గమనార్హం.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ (అక్షరం న్యూస్ ):** ప్రజలు,అధికారులు నాయకుల సహకారం తో ఐదు ఏండ్ల లో ముస్తాబాద్ మండలం ను మంత్రి కేటీఆర్ సహ కారంతో అభివృద్ధి చేశామని ఎంపీపీ జనగామ శరత్ రావు అన్నారు ముస్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జనగామ శరత్ రావు అధ్యక్షతనచివరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి గుండం నర్సయ్య సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డిలు హాజరైయ్యారు. వివిధ గ్రామాల ఎంపీటీసీలు మండల వివిధ శాఖల అధికారులు మండలంలోని సమస్యలపై సభలో సాదాసీదాగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు బడిబాట కార్యక్రమం చేపట్టిందని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల నోడల్ అధికారి సభలో తెలిపారు ముస్తాబాద్ ఎంపీటీసీ శ్రీనివాస్ ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు అరికట్టాలని ముందస్తుగా ఆ ప్రైవేట్ పాఠశాలలో నోటీసు బోర్డులో ప్రభుత్వ నిబంధన ప్రకారం తరగతుల ఫీజుల వివరాలు నోటీస్ బోర్డ్ లో అంటించాలని సభలో లేవనెత్తారు. అంగన్వాడి కేంద్రాలు ఒకే చోట నాలుగు అంగన్వాడీలు నడుసు న్నాయని వేర్వేరుగా అంగన్వాడీలు నిర్వహించాలని ఎంపీపీ సభలో సూపర్వైజర్ కు తెలిపారు అంగన్వాడీల పని చేస్తున్న 8 మంది ఆయాలు ఐదుగురు టీచర్లు జూన్ చివరిలో రిటైర్మెంట్ అవుతున్నారని సూపర్వైజర్ సభ దృష్టికి తీసుకువచ్చారు అంగ న్వాడివి లో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నదని చిన్నపిల్లలు అంత ప్రైవేటు పాఠశాలలో వెళుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ప్రతిరోజు మహిళలకు క్యాన్సర్ స్కానింగ్ నిర్వహిస్తున్నదని ఆయా గ్రామాల్లో సబ్ సెంటర్లు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి గీతాంజలి తెలిపారు టి బీ వ్యాధి రాకుండా కొత్తగా పెద్ద వాళ్లకు వ్యాక్సిన్ వచ్చిందని మండల ప్రజలు వినియోగించుకోవాలని సభలో తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు నెలలు గా ఒక్క ప్రసూత్రి కాలేదని సభలో తెలుపగా. వివరణ కోరారు.ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని, సీజరియన్ ఐనవాళ్లే వస్తున్నారని,అందు వలన చేయలేక పోయమని జిల్లా ఆసుపత్రి కి పంపించామని వైద్య అధికారిని సభలో తెలిపారు. ముస్తాబాద్ లో వైకుంఠ రథం లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపిటిసి శ్రీనివాస్ తెలిపారు దానిపై వెంటనే ఎంపీపీ స్పందించి మంత్రి కేటీఆర్ సొంత నిధుల తో ఇచ్చారని తెలిపారు ఎవరైనా దాతలు లేదా తన స్వంత డబ్బుల తో రెండు మూడు రోజుల్లో వైకుంఠ రథం బాగు చేస్తామని అన్నారు . ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనీ స్థలాలని అన్యకాంతం అవుతున్నాయి వాటిపై విచారణ చేపట్టాలని అంతేగాక ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు శూన్యమని. గతంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోలేదని వాటిపై వెంటనే జిల్లా కలెక్టర్ కు దృష్టికి తీసుకు వెళ్తామని సభలో ఎంపీపీ తెలిపారు.దీనిపై ఎంపీపీ స్పందించి సర్వ సభ్య సమావేశం లో తీర్మానం చేయాలని కోరారు.జూలై నాలుగు నాటికి ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలు పదవి కాలం ముగుస్తుందని ముందస్తుగా ఎంపీపీ జనగామ శరత్ రావు జెడ్పిటిసిని ఎంపీటీసీలు శాలువాలతో సత్కరించి మేమంటోలు అందించారు. మండల పరిషత్ కార్యాలయం అధికారులు సిబ్బంది ఎంపీపీ శాలువాతో సత్కరించి మెమొంటో అందించారు. తమ పరిపాలన కు సహరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. జడ్పిటిసి గుండం నర్సయ్య సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మండల కోప్సన్ సాధుల్,ఎంపీడీవో. ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు మృతిపట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిగ్భ్రాంతి





**ఖమ్మం/తల్లాడ జూన్ 8 (అక్షరంన్యూస్):** మీడియా రంగంలో విలువలతో కూడిన నూతన ఒరవడికి, ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు రామోజీరావు అని గుర్తుచేసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు . మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -08(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండల కేంద్రంకు చెందిన కరికే నాంపల్లి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం లో మరణించడంతో .మృతుని కుటుంబం కు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు తన మానవత్వంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి 50 కేజీల బియ్యం శనివారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ముస్తాబాద్ పరిధిలోని ఏ కుటుంబానికి ఆపద వచ్చిన తనవంతుగా ఎంతోకొంత ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు దీటి నర్సింలు కు కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సద్ది. మధు, మచ్చ కొండయ్య, ముక్క నర్సింలు, సుంచ శంకరి, నల్లబాలేశ్బు,పల్లటి రాజాం, బిస్కె, నాంపల్లి, మద్దికుంట రాజయ్య, సారుగు రాకేష్, శీల బాను, మెంగని. వీవేక్.తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళుతున్న కానిస్టేబుల్‌కు సన్మానం



**మద్నూర్ / జూన్ 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** పోలీస్ శాకాలో విధులు నిర్వహిస్తున్న ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బందికి బదిలిలు చేపట్టడం జరిగింది. శనివారం రోజున బాన్సువాడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న షేక్ ఇద్రిస్ కు సి. ఐ. కృష్ణ, ఎస్. ఐ. జగన్నతం, శాలువా, పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానం చేశారు. సి. ఐ. కృష్ణ మాట్లాడుతూ పోలీస్ శాకాలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ట్రాన్స్ఫర్లు చేపట్టడం జరిగింది. బాన్సవాడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ ఇద్రిస్ సేవాలు మార్వాలేనివి అని కొనియాడారు. మండల ప్రజలకు పోలీస్ సిబ్బంది స్నేహ పూరిత వాతావరణం కల్పించి ప్రజలకు పోలీస్ విభాగం ద్వారా సేవాలు అందించడం జరిగిందని తెలిపారు. బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎన్టీపీసీ శ్రీ మయిలో జిపిఏ సాధించిన విద్యార్థులకు, తల్లితండ్రులకు గౌరవ సత్కారం




**జ్యోతి నగర్ జూన్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** పదవ తరగతిలో అత్యుత్తమ జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎన్టిపిసి కాజిపల్లి రోడ్డు లోని శ్రీమయి కన్వెన్షన్ హాల్ లో గౌరవ సత్కార నిర్వహిస్తున్నామని కందుల సంధ్యారాణి - పోషం తెలిపారు. ఈ కార్యక్రమం లో రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని, 8ఇంక్లైన్ కాలని, అంతర్గాం, పాలకుర్తి, బసంత్ నగర్ ఏరియా లలో ఉన్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 10 వ తరగతి అత్యుత్తమ జి పి ఏ తో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు, మరియు తల్లితండ్రులకు గౌరవ సత్కారం చేయనున్నారు.

# బహుజనులు రాజ్యాధికారం కోసం ఐక్యం కావాలి

**- ధిక్కార కవిత్వం పుస్తకావిష్కరణ.**
**- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్**
**- కవులు రచయితలు.**



**నాగర్ కర్నూల్ జూన్ 8(అక్షరం న్యూస్):** బహుజనులు ఐక్యంగా పోరాటం చేయాలని అప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్అన్నారు. శనివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి మినీహాల్ లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ. నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో వనపట్ల సుబ్బయ్య డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదకత్వంలో వెలువడిన ధిక్కార కవితా సంకలనాన్ని జూలూరు గౌరిశంకర్ , ఎమ్మెల్సీకేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత గోరటివెంకన్నలు ఆవిష్కరించారు. ఈ సభకు చరిత్ర కారులు విమర్శకులు సంపాదకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ చరిత్రలో ఇంత గొప్ప పుస్తకం తెచ్చిన రచయితలను అభినందించారు. బహుజనుల చైతన్య పతాకాలు గా సంకలనంలో కవిత్వాలు ఉన్నాయన్నారు.దిక్కారా పుస్తకం సాక్షిగా కవులు ఎటువైపు ఉన్నారని ప్రశ్నించారు. దేశంలో స్వతంత్రం వచ్చిన ఇప్పటివరకు ప్రధాన మంత్రులు మంత్రులు మారిన అత్యధిక భాగంగా ఉన్న బీసీలకు దామాషా ప్రకారం రాజ్యాధికారం రావడంలేదని ఆయన విమర్శించారు .బహుజనుల కోసం ధిక్కార స్వరంతో సంఘటితంగా ఒకే వేదికపైకి వచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఐక్యంగా పోరాడితే విజయం సాధిస్తామని బీసీలకు న్యాయం చేద్దామని జూలూరు పిలుపునిచ్చారు. సమాజ చైతన్యం కోసం ప్రయత్నం చేసిన సంకలనం అభినందనీయమసంపాదకత్వం వహించిన సంగిశెట్టి ,వనపట్ల సుబ్బయ్య లను అభినందించారు. తెలంగాణ అమరవీరుల్లో బీసీలే ఎక్కువ,సకల జనుల సమ్మె.లో పాల్గొన్నది బిసిలే. మోదీతలొంచినా,చంద్రబాబు ను గద్దె ఎక్కించింది బిసి లే అన్నారు.దేశంలోమతో న్మాదాన్ని తిప్పిగొట్టాలి.బిసిల ను ఊచ కోత కోయడంలో కాంగ్రెస్,బిజెపి లు పోటీపడ్డవేనని దిక్కులేక ఇప్పుడు బిసి ల కులగణన నినాదం ఎత్తుకున్నారు.స్వాతంత్ర్యం వస్తే మా బహుజనుల కు ఏమిస్తారని పూలే అడిగిన ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు.దేశంలో స్వాతంత్ర్యం వచ్చినా . ప్రధాన మంత్రులు మారినా.ఇప్పటివరకు బహుజనులకు న్యాయం జరగలేదన్నారు. దేశంలో సింహభాగం బిసిలున్నా దామాషా ప్రకారం వారికి రాజ్యాధికారం దక్కాలని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంఎల్సీ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న మాట్లాడుతూ దేశంలో బహుజన చైతన్యం అవసరముందన్నారు. కులగణన చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.రిజర్వేషన్లలో కలాల లెక్కలు తేలనిదే ' పంచాయితీగాలకుతెరపడదన్నారు.పాలక వర్గాల కుట్రలు తెలుసుకొనిబహుజనులుఉద్యమించాలన్నారు.పూలేపై తెలుగులో తొలి కవిత రాసినప్రసాదమూర్తి మాట్లాడుతూ. పూలేపై ఇన్ని కవితలతో ఓబృహత్తర సంకలనం రావడం గొప్ప విషయమన్నారు.దేశంలో హిందూభావజాలానికి వ్యతిరేకంగా బహుజనులంతా కలిసికట్టుగా పోరాడాల్సిందే అన్నారు.కవి విమర్శకులు డా.సునూరి రవీందర్ మాట్లాడుతూ ధిక్కార కవిత్వంపై తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరగాలన్నారు..బహుజనుల ప్రయోజనాలకోసం ఈ చర్చ జరగాల్సిన అవసరముందన్నారు.జ్ఞానానికున్న విలువ తెలియక.ఇంకా మనం వెనకబడివున్నామన్నారు బోధించడం ,స్వీకరించడంవంటి పూలేబోధనలుతీసుకొని అంబేద్కర్ ముందుకునడిచారన్నారు.కాంగ్రెస్,బిజెపి లు బ్రాహ్మణిజానికి ఒకే నాణేనికి రెండుపక్కలన్నారు.. సామాజిక పరమైన రచనలు రాసేవారు తక్కువయ్యారని అన్నారు.వెలివాడలకు అక్షరాలు నేర్పినవారుపూలేదంపతులన్నారు.ఈరోజు పూలేగురించి చర్చకు తెరదీయడానికి ధిక్కార కవిత్వంతెచ్చిన సంపాదకులను ఆయన అభినందించారు.కవి రచయిత్రి ఉషారాణి,వెల్దండి శ్రీదర్ , కవి రచయిత మానవ హక్కుల కార్యకర్త ఉప్పల బాలరాజు లు ప్రసంగించారు.కందికొండ మోహన్, ఎదిరేపల్లి కాశన్న ,కల్వకోలు మద్దిలేటి మచ్చల దినకర్ వెంకట్ పవార్ ఖాజా తగుళ్ల గోపాలు గోరటి రమేష్ వద్దిరాజు ప్రవీణ్ రాఘవేందర్ విజయ్ కాంత్ జయప్రకాష్ కాశీదాస్ తదితరులు పాల్గొన్నారు .